# M.A.L.D. Govt. Degree & pg College,

Gadwal – 509125,

**Jogulamba Gadwal Dist., Telangana State**

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : బస్వాపురం MANDAL : గట్టు DISTRICT : జోగులాంబ గద్వాల్

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | E. Manjula | 20033024441015 | BSC (MPC) E/M |
| 2. | E. Mamatha. | 20033024445524 | BSC (BZC) T/M |
| 3. | E. Anusha | 20033024129510 | BA (HEP) T/M |
| | | | |
| | | | |

SUPERVISOR – B. Prashanthi : B. P

Sri. J. Bikya Naik :

(College Coordinator)

Sri. M H Nagabhushanam

( Dist Coordinator)

Principal

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

1) భౌగోళిక నైసర్గిక స్వరూపం :-

మా ఊరి పేరు బస్వాపురం. మాది తెలంగాణా ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామం. మా ఊరి చుట్టూ కొండలు, గుట్టలు ఎక్కువగా వుంటాయి. మా ఊరి నలువైపులా పడమర ఆంజనేయస్వామి గుడి, తూర్పున ప్రాథమిక పాఠశాల, ఉత్తరాన కొండలు, గుట్టలు వుంటాయి.

i) జలవనరులు :-

మా ఊరికి నీటి వసతి సరిగా లేదు. ఊరికి దగ్గరలో వున్న చెరువులకి వెళ్ళి నీళ్ళు తెచ్చుకునేవాళ్ళం. మా ఊరికి దగ్గరలో వున్న "హన్మంతయ్య" చెరువు" కి వెళ్ళి తెచ్చుకునేవాళ్ళం. మా ఊరి మధ్యలో ఒక బావి వుంటుంది. దానిలో నీరు మాత్రం వుండదు. దానిని మేము "ఊరిబావి" అని పిలుస్తాము. ఉదయం, సాయంత్రం రెండు పూటలు హన్మంతయ్య చెరువు దగ్గరకి వెళ్ళి నీటిని తెచ్చుకునేవాళ్ళం.

ii) వనరులు :-

మా ఊరి చుట్టూ కొండలతో, గుట్టలతో కూడుకొని వుంటుంది. మా ఊరు చాలా చిన్నది. మొత్తం కలిపి సుమారు 920, ఇండ్లు 178 వుంటాయి అంతే. వంశపారంపర్యంగా తండ్రి కొడుకులకి ఇచ్చే ఆస్తులే మా భూములు. మా కష్టాలు తీర్చేది ఈ భూదేవే. ఒక ఇంట్లో అన్నదమ్ములందరూ కలిసి ఉమ్మడిగా వ్యవసాయం చేస్తాం. మా పొలాలకి నీరు లేక చాలా మంది వ్యవసాయం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడి మాకు ఇప్పుడు దగ్గరలో వున్న బ్రాలంపాడు డ్యాం నుంచి "కాలువ లైన్" తెచ్చుకొని దానికి 2 లక్షలు పైనా ఖర్చు పెట్టి మరి

## చారిత్రక అంశాలు :

మా గ్రామం ఒక అడవికి దగ్గరలో ఉండేది మారు మూల గ్రామం దాదాపు 5 తరాలుగా కులాలు ప్రకారంగా స్థిరపడ్డారు మా గ్రామం చుట్టు కొండలు చెట్లు ప్రకృతి పొలాలు ఉన్నాయి మా గ్రామానికి ఒకప్పుడు ఎలాంటి బడి/ఆసుపత్రి రోడ్డు మంచి సౌకర్యాలు లేవు కుటుంబంతో సంబంధం లేకుండా మా గ్రామంలో కులాలు బతుకుతూ ఉంటారు మా గ్రామం పేరు మొదట్లో బసవాపురం ప్రస్తుతం మా గ్రామాన్ని బసవపురం అని పిలుస్తున్నారు

మా గ్రామంలో కాలక్రమేణా ఎన్నో మార్పులు వచ్చాయి. మా గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉంది పిల్లలు పొలాలకి వెళ్లడం మాని చదువుకుంటున్నారు ఒకప్పుడు మా గ్రామంలో నీటి కొరత ఉండేది కాని ఇప్పుడు నీటికి ఎలాంటి సమస్య లేదు.

బసవాపురం మా ఊరి పేరు మొదట్లో, ఆ పేరు రావడానికి కారణం బసవన్న అయిన ఒకప్పుడు మా గ్రామానికి పెద్ద ఎలాంటి తగాదాలు అయిన సరే ఆయన దగ్గరికి వెళ్లి పరిష్కరించేవారు. ఆయన ఒక పెద్ద మనిషి హోదాలో ఉండి న్యాయం చెప్పేవారు ఆయన మా గ్రామంలో అనేక తీర్మానములు చెప్పేవారు అందువలన ఆయన జ్ఞాపకార్థం. మా గ్రామానికి బసవాపురం అని వచ్చింది మా గ్రామంలో ప్రాచీన దేవాలయం ఉంది. మా గ్రామంలో ఎలాంటి చారిత్రక కట్టడాలు లేవు మా గ్రామంలో ఎలాంటి అవశేషాలు లేవు ఒకప్పుడు ఇంటి గోడలు మట్టితో బండలతో నిర్మించేవారు

**పండుగలు / జాతరలు :-** మా గ్రామంలో శ్రీ గంగానమ్మ తల్లి ఒక ఇంట ఉండి ఒకప్పుడు గంగానమ్మ తల్లి అంటే ప్రాణం పెట్టేవారు నేటికీ ఉండి వస్తున్నది అని ఆ తల్లికి పెద్ద ఉత్సవం అని ఒక నమ్మకం ఉంది ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతారు అని మా గ్రామ ప్రజలు అంత నమ్ముతారు. ప్రజలకు ప్రతి మొక్కు గొప్పగా ఉత్సవాలు జరుపుతారు. (నాటి మూడవ రోజు ఊరేగింపు) శ్రీ గంగానమ్మ తల్లిని పల్లకి మీద మా గ్రామంలోని వీధుల-న తిప్పుతారు. మా గ్రామంలో ప్రతి ఒకరు కుల మత భేదం లేకుండా ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు.

మా గ్రామంలోని గంగానమ్మ తల్లిని నమ్మకంతో కోరికలు కోరితే తీరుస్తుంది అని పక్క గ్రామాల నుంచి కూడా ప్రజలు తరలి వస్తారు. మా గ్రామంలో ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు ఒక వ్యక్తి మీద గంగానమ్మ తల్లి పూనుతుంది అని వచ్చిన సమస్యలు తీరుస్తుంది అని మా గ్రామస్థులు నమ్ముతారు.

ఒకప్పుడు ఎలాంటి విద్యుత్ సౌకర్యం లేదు మా గ్రామంలో 3 కులాల ప్రజలు ఎలాంటి కుల భేదం లేకుండా కలిసి ఉంటారు. ఎలాంటి సమస్యలైనా కలిసి పరిష్కరించు-కుంటారు మా గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ బడి చౌకదానం. చౌకధరల దుకాణం. కూడా లేదు కాని. మా ఊరికి ప్రత్యేక గుర్తింపు కూడా లేదు ఉపాధ్యాయులు కూడా సరిగా వచ్చేవారు కాదు పదవ తరగతి వరకు మా ఊరిలో బడి ఉంది. అందు-వలన మా గ్రామంలో చాలా మంది పిల్లలు చదువు మాని పనులకు వెళ్ళేవారు. మా గ్రామంలో ఈ సమస్యలు నేటికి కూడా ఉంది

మా గ్రామ జీవన విధానం :- మా గ్రామస్థుల జీవన విధానం మామూలుగా ఉండేది వారు చాలా కష్టపడి పని చేసేవారు పిల్లల్ని సరిగా చదివించకుండా పనులకు పంపించేవారు ఆ పనులకు బదులు గ్రామంలోని వ్యవసాయ పనులకు పంపించేవారు కాని మా గ్రామంలో కులాల లింగ భేదం. చూపిస్తారు పురుషులను ఒకరకంగా స్త్రీలను ఒకరకంగా చూసేవారు పురుషులకు అధిక ప్రాధాన్యత ప్రత్యేకంగా ఆడపిల్లలు పుట్టిన వారిని ఒక బానిసలా చూసేవారు వారి చిన్న వయస్సులోనే బాల్య వివాహం చేసి వారి జీవితాలను నాశనం చేసేవారు.

కాని వారిలో ఎలా ఉండాలి అని తెలిసిన జ్ఞానం కూడా పెరిగి ఆడపిల్లలను విద్యను చదువడం వల్ల వారిలో ఎంతో మార్పులు వస్తున్నాయి గతి తప్పుతున్నారు. ప్రభుత్వం. 18. సం॥లు నిండిన వారికి పెళ్లి చేయాలి అని దానిని అతిక్రమించి వివాహాలు చేయడం వల్ల నేరంగా వారు చిన్న వయస్సులోనే చనిపోతున్నారు.

ఒకప్పుడు మా గ్రామంలో కులాలు ఎలాంటి కులమత భేదం లేకుండా జీవించేవారు కాని ప్రస్తుతం పెద్ద సమాజంలో ఓ ఎక్కువ తరం వారు తక్కువ తరం వారు అని భేదం చూపుతున్నారు. కాని మళ్లీ ఒక్కటవుతారని ఆశిస్తూ ఉంటారు

మా ఊరిలో ఎలాంటి పరిశ్రమలు లేవు మా గ్రామం చుట్టు ప్రక్కల కూడా ఎలాంటి పెద్ద పట్టణాలు పరిశ్రమలు లేవు ఒకప్పుడు మా గ్రామంలో సాంప్రదాయక వృత్తుల సమాజజీవనం సరిగా ఉండేది కాదు కాని ప్రస్తుతం బాగుంది.

ID: 2003302444455E . MAMATHA
24
BSC [BZC] T/m

## ఆర్థిక అంశాలు :=

చారిత్రక అంశాలు :
ఆర్థిక అంశాలు :

మా గ్రామం పేరు బాల్చిపురం మా గ్రామం చాలా చిన్నది అయిన ఆర్థికంగా వెనుకబడి ఉంది మా గ్రామంలో సుమారు 500 కుటుంబాలు ఉన్నాయి. మా గ్రామానికి చుట్టు పక్కల గాని ఎలాంటి నదులు కాలు-వలు చెరువులు లేవు మా గ్రామస్థులందరు వర్షాధార పంటలు మాత్రమే పండిస్తారు. కొంత మంది భూస్వాములు మాత్రమే బోరు బావుల ద్వారా పంటలు పండిస్తారు. సరైన నీరు వారికి అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ఎక్కువ పంటలు పండించరు. కావున రైతులు వేరే ప్రాంతా-లకు వలస వెళ్తుంటారు.

ఒక మా గ్రామంలో ప్రతి కుటుంబానికి 1 లేదా 2 ఎకరాల పొలం మాత్రమే ఉంది అది కూడా వర్షాధార పంటలు కావడంలో దాన్ని పండించిన ఎక్కువ దిగుబడి రాకపోవడంలో మరియు సరైన గిట్టుబాటు ధర రాకపోవడంలో రైతులు కూడా కష్టాలుగా మారుతున్నారు ఆ కూలీని తీర్చడం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లి వారి కుటుంబం మొత్తం కార్మికులుగా పని చేస్తున్నారు.

మానవుని జీవన అవసరాలలో విద్య ఒకటి గాని మా గ్రామంలో సరైన విద్య అందుబాటులో లేదు. అందువల్ల మా గ్రామంలో పిల్లలు నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకోవడానికి మా గ్రామం పిల్లలు వేరే గ్రామానికి 2 మైలు దూరం నడిచి వెళ్ళాల్సి వస్తుంది. మా గ్రామంలో ఉండే పాఠశాలలో సరైన వసతి లేవు తరగతికి తగిన మంది ఉపాధ్యాయులు లేరు.
గ్రామాలలో చాలా వరకు నాణ్యత రహిత విద్యను అభ్యసిస్తున్నారు.

మా గ్రామంలో ఉండే పాఠశాల శిథిలావస్థలో ఉంది. దాని మరామతులకు. సంబంధించిన డబ్బు ప్రభుత్వ అందించడం లేదు. మా గ్రామానికి సరైన రోడ్డు వసతి లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు రావడం లేవు వచ్చినా సరైన సమయానికి పాఠశాలకు. రావడం లేదు. మా గ్రామంలో లింగ వివక్షత ఉంది ఆడపిల్లలను తక్కువగా చూస్తారు. వల్ల వారిని చిన్న వయస్సులోనే పాఠశాలలో చదువుతున్న పిల్లలు కూలి పని చేయించి వారిని కూలి బానిసలుగా తయారు చేస్తున్నారు పురుషునికి అధిక ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల తొందరగా కాంపాలి అనే నెపంతో ఆడపిల్లలు బాల్యవివాహాలు చేయడం మా గ్రామంలో జరుగుతుంది.

మా గ్రామంలో సరైన నీటి వసతి కూడా లేదు. గ్రామం చుట్టు ఎలాంటి నదులు కాలువలు లేక పోవడంలో ప్రజలు తాగునీటి కొరకు ఇబ్బంది పడుతున్నారు భూగర్భముల దగ్గర ఉన్న నీటిని వారు తెచ్చుకుంటారు. కాని కిందటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో మా గ్రామంలో ఎలాంటి నీటి కొరత లేదు. అలాగే ఒకప్పుడు మా గ్రామంలో మురుగు దొడ్లు కూడా లేవు మా గ్రామంలో ఉండే ప్రజలు ఆరు బయటకే వెళ్ళి మల్ల విసర్జన చేసేవారు కాని ఇప్పుడు ప్రభుత్వం అందించే సహాయంతో మరుగు దొడ్లను నిర్మించుకున్నారు.

మా గ్రామంలో పారిశుధ్యం ఎక్కువగా లేదు అపరిశుభ్రంగా ఉంది దాని వల్ల గ్రామస్థులకు ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయి.

## వైద్య సదుపాయలు :-

మా గ్రామంలో ఎలాంటి వైద్య సదుపాయాలు లేవు మా గ్రా-మంలో ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు చికిత్స చేయించుకోవడానికి పట్నాలకు వెళ్ళాల్సి వస్తుంది. వైద్య సదుపాయాలు లేక పోవడం వల్ల గ్రామస్థులకు అత్యవసరమైన పరిస్థితులలో సరైన వైద్యం లేక మరణిస్తున్నారు. మా పక్క గ్రామంలో ఉండే డాక్టర్ కూడా అనుభవం లేని వారు నాటు రకం విద్యను అభ్యసించినవారు. డాక్టర్ గా ఉండటంలో మా గ్రామం ప్రజలు అనేక సమస్యలను అనుభవిస్తున్నారు.

మా గ్రామంలో యువకులలో ప్రజలు నిరక్షరాస్యులు కావడంలో వారు వైద్యుల కంటే భూతవైద్యులను ఎక్కువగా నమ్ముతున్నారు. దాని వల్లన ప్రజలు శీఘ్రంగా ఎంతో నష్టపోతున్నారు.

## విద్యుత్ సదుపాయలు

ఒకప్పుడు మా గ్రామంలో ఎలాంటి విద్యుత్ సరఫరా లేదు. మా తాతయ్య అమ్మమ్మలు రాత్రి పూట దీపాలతో చదివేవారు. విద్యుత్ దీపాలు కూడా లేవు మేము పుట్టినప్పటి నుంచి కూడా సరైన విద్యుత్ సౌకర్యం లేదు మా గ్రామంలో ఎన్ని బోరు బావులు కావడంలో పని చేయడానికి విద్యుత్ అవసరం అవుతుంది మా గ్రామానికి 4 గంటల విద్యుత్ రావడంలో అది కూడా రాత్రి వేళలు లేదా పగలు రావడంలో గ్రామస్థులు మోటార్లను

అను చెరువునకి అక్కడ నుంచి కూడా కాలువ తీసి పొలాల దగ్గరకి వర్షపు నీటిని తెచ్చి పొలానికి నీరు పెట్టేవారు. మా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నవి. వ్యవసాయం కూడా గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉండటానికి చాలా ఉపయోగపడింది. ఇలా చెరువుల వల్ల ఉపయోగపడుతున్నారు.

## రవాణా సౌకర్యం.

మా గ్రామంలో ఎటువంటి రవాణా సౌకర్యం కూడా లేదు ముఖ్యంగా మా గ్రామంలో ఎటువంటి బస్సు మార్గం కూడా లేదు మా గ్రామం లోపల ఎటువంటి బస్సు సౌకర్యం కూడా లేదు. అందువల్లన గ్రామంలోకి ఎటువంటి వాహనాలు కూడా రావు. ఒకప్పుడు గ్రామం నుంచి పట్టణానికి వెళ్ళాలి అంటే నాలుగు మైళ్ళు నడిచి వెళ్ళేవారు. మరియు కొన్ని వాహనాలలో ఎక్కువ డబ్బులు చెల్లించి వెళ్ళేవారు. ఇప్పుడు కొద్దిగా మా ఊరికి ఆటోలు వస్తున్నాయి. కొత్త రహదారి వేయడంతో ఎటువంటి రవాణా సౌకర్యం లేదు.

ప్రజలు. నిత్యావసర సరుకుల కోసం. పట్టణం వెళ్ళడానికి ఆటో సౌకర్యాలు ఎదురుచూస్తున్నారు మా గ్రామంలో సరైన సమయం కూడా లేదు, మా గ్రామంలో సరైన సమయంలో మా గ్రామస్థులు. ఇతర గ్రామాలకు. సకాలంలో సరైన వెళ్ళలేకపోతున్నారు. మా గ్రామంలో వ్యక్తులకు వైద్యం కూడా ఇతర గ్రామాలలో ప్రయాణం వల్ల మా వృద్ధులు చాలా కష్టపడుతున్నారు. మా గ్రామంలో చాలా మంది ప్రజలకు సరైన వైద్యం కూడా లేదు. ఎటువంటి ఆస్పత్రులు ప్రజలు ఎదురుచూస్తున్నారు

వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నాం. మా ఊరిలో కొంతమంది పంటనష్టం వచ్చి, అప్పులు ఎక్కువై కొంతమంది వలసవెళ్ళి జీవనం గడుపుతున్నారు కొంతమంది పొలాలు వద్దనే గుడిసె వేసుకొని నిత్యావసర సరుకులు అక్కడికే తీసుకువెళ్ళి అక్కడే జీవిస్తారు.

## సామాజిక అంశాలు :

మా ఊరు చాలా చిన్నది. మా ఊరిలో 3 - కులాలు మాత్రమే వుంటాయి. 1) ఈడిగ 2) బోయ 3) వడ్డెవారు. ఎక్కువ మంది ఈడిగ వారు, బోయ వారు వుంటారు. వడ్డెవారు చాలా తక్కువ వారివి మొత్తం కలిపి 5 - ఇండ్లు మాత్రమే వుంటాయి. మేము ఏ కులమత భేధం లేకుండా ఆప్యాయతలతో కలిసి-వుంటాము. అప్పట్లో ఈడిగోళ్ళు ఎక్కువ, బోయవారు తక్కువ కులమని వారిని ఇంట్లోకి రానిచ్చేవాళ్ళు కాదని మా తాతగారు చెబుతుండేవారు. కాలం మారే కొద్దీ అవన్నీ తొలగిపోయి ఇప్పుడు అందరూ సంతోషంగా వున్నాము.

ఏ కులమత భేధం లేకుండా వారిని మేము పలకరించడం, మమ్మల్ని వారు పలకరించడం కష్టాల్లో, ఒకరికొకరు తోడుగా నిలబడి ఏదైనా గొడవ జరిగితే సర్దిచెప్పుకుని జీవించేవాళ్ళం. ఏదైనా పండుగ వస్తే ఇంటికి చుట్టాలు వస్తే వారందరిని పరిచయం చేసుకో-వడం ఇలా ఒకరినొకరు పలకరించు ఆనందంగా గడిపేవాళ్ళం. అన్నదమ్ముల మధ్య ఆస్తుల విషయంలో అప్పుడప్పుడు గొడవలు అవుతాయి.

## సాంస్కృతిక అంశాలు :

### కోలాటం :

మా ఊరిలో అందరూ కలిసి రాత్రిపూట "బజారు" దగ్గరికి వెళ్ళి కోలాటం వేసేవాళ్ళం. పాటలు పాడుతూ దానికి కోరస్ అందిపుచ్చుకుంటూ లయబద్ధంగా కాళ్ళు ఆడుతూ వృత్తాకార మార్గంలో ఎదురెదురు నిల్చుని కర్రలతో కోలాటం వేసేవాళ్ళం. కోలాటం అంటే మాకెంతో సరదా. రాత్రి 11, 12 గంటలు అయినా ఇంటికి వెళ్ళకుండా మారాం చేసి మరీ కోలాటంలో పాల్గొనేవాళ్ళం.

### బొడ్డెమ్మ :

మేమంతా కలిసి ఆటపాటలతో బొడ్డెమ్మ పోసేవాళ్ళం. పెద్దలు, చిన్నలు అందరు కలిసి మధ్యలో ఒక చిన్నపిల్లవాడిని కూర్చోబెట్టి వాడి చుట్టూ చప్పట్లతో బొడ్డెమ్మ పోస్తాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పొలాల్లో పనిచేసి అలసిపోయిన అలసటను ఈ విధంగా ఆటపాటల రూపంలో తీర్చుకునేవారు.

### కబడ్డీ :

ఇది అందరికీ తెలిసిన ఆటనే అప్పట్లో పిల్లలంతా కలిసి ఈ ఆటను ఆడేవారు. దెబ్బలు తగిలేవి, అయినా సరే ఒక్కరు కూడా వినకుండా వినోదంతో కబడ్డీ ఆటను ఆడేవారం. చలికాలంలో అయితే చలిమంటలు వేసుకొని అందరూ ముచ్చట్లతో చలికాచుకునేవారం.

## గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు :-

### జనవరి → ఉరుసు ఉత్సవాలు

ఇది రెండు రోజుల పండుగ. ఈ పండుగను మా ఊరి వారందరం ఎంతో ఘనంగా జరుపుకుంటాం. ఒకరోజు గంధం, ఇంకో రోజు ఉరుసు ఈ విధంగా రెండు రోజులు జరుపుతాం. పండుగకు ముందుగానే కావాల్సిన సరుకులు, గొర్రె పొట్టేలు తెచ్చుకుంటాం. మాకు కావాల్సిన బంధువులందరిని ఆహ్వానిస్తాం. ముందుగా గంధం రోజు ఇల్లు కళ్ళాపి చల్లుకొని కావాల్సిన పదార్థాలన్నీ తయారు చేసుకుంటాం. సాయంత్రం రొట్టెలు, బెల్లంతో కలిపిన ఒక పదార్థం తయారుచేసుకుంటాం. ఎంతో రుచిగా వుంటుంది దానిపేరు "మలీదా" అని పిలుస్తాం. మలీదా తీసుకొని బ్యాండు మేళంతో ఊరేగింపుతో రాత్రికి "అల్లా" పేరుని దర్గా దగ్గరికి వెళ్ళి మలీదా సమర్పించి, టెంకాయలు కొట్టుకొని ఇంటికి తిరిగి వస్తాం.

మరుసటి రోజు రాత్రి అందరూ గొర్రెపొట్టేలు దర్గా దగ్గరికి వెళ్ళి పొట్టేలు సమర్పించి అక్కడే కూర వండుకొని ఆయనకు సమర్పించి మిగిలిన దానిని ఇంటికి తీసుకువచ్చి అందరూ బంధువులతో కలిసి భోజనం చేస్తాం. ఇంకా మరుసటి రోజు ఉదయం చిన్నగా జాతర జరుగుతుంది దానికి అందరూ వెళ్ళి కావాల్సిన వస్తువులని కొనుక్కుంటాం. మా ఉరుసు జాతరలో "బెల్లంపుల్ల" ఫేమస్.

ఉగాది → మార్చినెల :-

ఈ పండుగంటే మాకెంతో ఇష్టం. ఈ పండుగ రోజు అందరూ కలసి దేవునికి నైవేద్యాన్ని సమర్పించి ఆశీర్వాదం తీసుకుంటాం. ఇంటికి తోరణాలు మామిడాకులతో కట్టి ఇళ్లంతా అలంకరించి ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటాం. ఈ పండుగ ప్రత్యేకత "ఉగాది పచ్చడి" షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని కుటుంబసభ్యులందరూ సేవిస్తాము.

ఏరువాక పౌర్ణమి :-

ఇది రెండు రోజుల పండుగ ముందురోజు భక్ష్యాలు చేసుకొని దేవునికి సమర్పిస్తాం. ఆ రోజు సాయంత్రం మా ఊరిలో ఎద్దుల పోటీ నిర్వహిస్తాము. ఒక బలమైన తాడును కట్టి ఎద్దులకు పోటీ పెడతాము. ఆ తాడును తెంపిన ఎద్దుల జంట గెలిచినట్లు ప్రకటిస్తారు. ఆ తెగిన తాడును చిన్న చిన్న దారాలుగా చేసుకొని చేతులకు కట్టుకుంటాము. ఇలా చేస్తే మంచి జరుగుతుందని మా ఊరి నమ్మకం. ఏరువాక పౌర్ణమి అంటేనే ఎద్దులను ఎంతో అందంగా తయారుచేస్తాము. ఇంకా మరికొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తాము.

దసరా పండుగ :-

ఇది 9 రోజుల పండుగ. అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో అవతారంలో కనిపిస్తారని మా నమ్మకం. దసరా పండుగ రోజూ యథావిధిగా దేవునికి నైవేద్యం సమర్పించి, కొబ్బరికాయలు కొడతాము. ఈ పండుగ ప్రత్యేకత ఏమిటంటే మా పొలాల దగ్గరలో వున్న జమ్మిచెట్టు దగ్గరకు వెళ్ళి పూజచేసి జమ్మి ఆకు తెచ్చుకొని దానిని పెద్దల చేతిలో పెట్టి ఆశీర్వాదం

తీసుకుంటాం. ఉప్పు ఆకు పెద్దవారి చేతిలో పెట్టి వారి కాళ్ళు మొక్కి "బంగారు తీసుకొని బంగారు లాగా ఉండు" అని ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీ.

### * దీపావళి పండుగ :-

ఇది మాకెంతో ప్రత్యేకమైన పండుగ. ఈ పండుగకు కుటుంబంలో ఉన్న వారందరూ కొత్తబట్టలు కొనుక్కుంటాం. ఈ పండుగకు దేవునికి నైవేద్యాలు సమర్పించి కొబ్బరికాయలు కొడతాము. మా కుటుంబంలో ఎవరైనా చనిపోయి ఉంటే మా తాత, ముత్తాతలను తలుచుకొని వారి సంతోష సూచికగా కొత్తబట్టలు వారికి ఎత్తించి తర్వాత మేము వాటిని ధరిస్తాము. మరుసటి రోజు దీపావళి పండుగ సందర్భంగా వెంకటాపురం జాతరకు వెళ్తాము. అక్కడ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకొని ఆ జాతరలో మాకు కావాల్సిన వస్తువులను తీసుకుంటాం. ఆ రోజంతా రంగుల రాట్నం ఎక్కి జాలీగా గడుపుతాము. టపాసులు బాగా కాలుస్తాము. ఇంటి చుట్టూ దీపాలను వెలిగించి సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటాం.

### * దేవుళ్ళ దింపే పండుగ :-

ఇది నెల రోజుల పండుగ. జూన్ మాసంలో జరుపుకుంటాం. ఇది శ్రావణమాస సమయంలో జరుపుకుంటాం. ఈ పండుగ సందర్భంగా మేము నెల రోజులు ఎటువంటి నీసు పదార్థాలు ముట్టుకోకుండా శాకాహారం తింటాము. మా ఊరిలో పెద్దలు, పిల్లలు కొంతమంది ప్రతి సాయంత్రం భజన చేస్తూ మా ఇండ్ల ముందుకు వస్తారు.

వారి మధ్యలో ఒక చిన్నపాప హారతులు పట్టుకొని వుంటుంది. వారు మా ఇంటి ముంగిటకు రాగానే వారికి పూజలు చేసి నీటితో పాదాలను కడిగి వారికి బొట్టు పెట్టి వారి ఆశీర్వాదం తీసుకుంటాం. ఈ విధంగా వారు భజన చేస్తూ పాటలు పాడుకుంటూ ఊరంతా తిరుగుతారు. ఈ విధంగా 4 వారాలు మా ఇండ్ల ముంగిటకు వస్తారు. 5 వ వారం పండగ నిర్వహిస్తాం. పండగ రోజు 5 మంది పెద్దవారు చెరువు దగ్గరకు వెళ్ళి చెరువు నీళ్ళను తెచ్చి, ఆ నీటితో దేవుడిని కడిగి దేవాలయాన్ని పవిత్రం మస్త్రాయి చేస్తారు. మేమందరం సాయంత్రం మా ఊరి చివర వున్న గట్టు దగ్గరకు వెళ్ళి కాసేపు కూర్చుని వస్తాము. ఎద్దులబండి మీద దేవుడిని ఊరేగింపి మళ్ళీ ఊర్లో వున్న గుడి దగ్గరకు తీసుకువస్తారు. ఆ ఎద్దులబండి వెనకాల చిన్నారులు హారతులు పట్టుకొని వస్తారు. ఆ తర్వాత ఊరి జనం వస్తాము. ఆ పండుగ రోజు మా ఊరి పెద్దలు కొంతమంది కలిసి రాత్రంతా పడుకోకుండా దేవుని ముందు భజన చేస్తూ వుంటారు. మరుసటి రోజు ఉదయం గ్రామప్రజలందరికి ప్రసాదం పంచుతారు. దీనితో ఈ పండగ పూర్తవుతుంది.

## సారమ్మ పండంగ :-

ఇది మా ఊర్లో జరిగే అతి పెద్ద పండుగ. ఈ పండుగకు నెల రోజుల ముందే సారమ్మ అవ్వకు, ఊటమ్మ అవ్వకు రెండు పోతులను పెంచుతాము. పండంగ రోజు తెల్లవారుజామున ఆ రెండు పోతులను సారమ్మ అవ్వకు, ఊటమ్మ అవ్వకు బలి ఇస్తారు. ఇళ్లల్లో ప్రతిఒక్కరు కొత్త బట్టలు తెచ్చుకుంటాం. ప్రతి ఇంటికి ఒకరు కోళ్లను బలిచ్చి ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటాం.

## అక్షరాస్యత - నిరుద్యోగం :

మా ఊళ్లో అక్షరాస్యత చాలా తక్కువ శాతం వుంటుంది. అసలు మాది ఒక వెనుకబడిన మండలం. కాబట్టి ఎవరూ పట్టించుకోక అక్షరాస్యత చాలా వెనుకబడింది. అసలు మా ఊళ్లో ఇప్పటివరకు రోడ్డు వసతి లేదు. city కి పోవాలంటే ఒకటిన్నర కిలోమీటర్లు నడిచి వెళ్ళి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. అసలు ఊరి మధ్యలో వున్న బావిని పూడ్చేయడానికి ఇంతవరకు గవర్నమెంట్ నుంచి నిధులు విడుదల కాలేదంటే మా ఊరు పరిస్థితేంటో కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది కదూ! ప్రాథమిక పాఠశాల కూడా నిర్మాణం చాలా పాతబడింది. ఒకటే భవనం మాత్రమే కట్టించారు. మరొకటి కట్టడా-నికి ఇంకా నిధులు రాలేదు. ఇలా మా ఊళ్లో వసతులు సరిగా లేక పెద్దవారూ ఎవ్వరూ చదువుకోలేదు. వాళ్ళు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదన్న తల్లిదండ్రుల కళ నెరవేర్చాలనున్నా నీరుకారింది. ఇప్పటివరకూ కూడా రేషన్ బియ్యం పక్క ఊరికి వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ముసలివారు పింఛను కూడా మా పక్క ఊరికి వెళ్ళి తెచ్చుకుంటారు. ఈ మధ్యనే మా ఊరు పోస్టాఫీసు అయ్యింది. ఇక నిరుద్యోగం విషయా-నికి వస్తే చాలా దురదృష్టకరం. మా ఊరి పిల్లలు పక్కన ఊరికి సైకిళ్ళ మీద వెళ్ళి చదువుకుంటారు. మా ఊరు మొత్తం కలిపి చదువుకున్నవారు 30 మంది వుంటే అందులో ఉద్యోగం పొందినవారు ముగ్గురు లేదా నలుగురు వుండవచ్చు. కొంతమంది డిగ్రీలు పూర్తి చేసినా సరే ఉద్యోగాలు లేక వ్యవసాయాన్ని చేసుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యమం – పునర్నిర్మాణం :-

తెలంగాణ ఉద్యమంలో మా ఊరి వారు కూడా పాల్గొన్నారు. తెలంగాణ సభలకు కూడా మా గ్రామస్థులు కొంతమంది పాల్గొన్నారు. ఎంతో వెనుకబడిన మా గ్రామం తెలంగాణ వచ్చాక కొంత అభివృద్ధి వైపు కొనసాగుతుంది. మా ఊరి రైతులు రైతుబంధు ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పంటలకు 'కనీస మద్దతు ధర ప్రకటిస్తున్నందువల్ల ఎవరూ నష్టపోకుండా ఉంటున్నారు. ఊరి లోపల c.c. రోడ్డు నిర్మాణం చేపట్టారు. మా ఊరు కొంచెం కొంచెం పెద్దదిగా మారిపోతుంది. త్వరలోనే మా ఊరుకు బస్సు వచ్చే విధంగా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అప్పుడు చెత్తను రోడ్ల మీద పడేసేవాళ్ళు. ఇప్పుడు మా ఊరు వాళ్ళు చాలా నీటుగా చెత్తను మున్సిపాలిటీ సంఘానికి అందిస్తున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఊరి చుట్టూ చెట్లు నాటించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. అప్పుడు నీటికి ఎంతో దూరంగా వెళ్ళేవాళ్ళం కాని తెలంగాణ వచ్చాక ఆ కష్టం లేకుండా ఇంటింటికి "మిషన్ భగీరథ" పథకం తెచ్చారు. ఒకప్పుడు మా ఊర్లో అంగన్వాడి కేంద్రం ఉండేది కాదు ఇప్పుడు ఒక అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పిల్లలకి, గర్భిణీ స్త్రీలకి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ విధంగా మా ఊరు అభివృద్ధి వైపు ప్రయాణం మొదలుపెట్టింది. ఈ ప్రయాణం వేగాన్ని పుంజుకొని శిఖరాన్ని అందుకోవాలని కోరుకుంటూ సెలవు....